


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 15 జూన్ 2025 4 పేజీలు





# జిల్లాలో పని చేయడం గొప్ప అనుభూతిని అందించింది

- అందరి సహకారంతోనే నిజామాబాద్‌ను ముందంజలో నిలుపగలిగాం
- వీడ్కోలు సమావేశంలో బదిలీపై వెళ్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
- ఇదే ఒరవడితో ముందుకెళ్తామని నూతన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టీకరణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్‌లో దాదాపు రెండున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించడం ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని, జిల్లాతో ఏర్పడిన అనుబంధం ఎన్నటికీ మర్చిపోలేనిదని జిల్లా కలెక్టర్‌గా పనిచేసి ఇటీవలే బదిలీ అయిన రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఆయన బదిలీపై వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన టి.వినయ్ కృష్ణారెడ్డికి ఇదే వేదికపై స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు.అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు బదిలీ అయిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పనితీరును, ఆయనతో కలిసి పని చేసిన అనుబంధాన్ని గుర్తు చేస్తూ ఘనంగా సన్మానించారు. (మిగతా 2లో)



## సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం

# నరేంద్ర మోడీ సొంతం

- అన్నదాతలకు అండగా నరేంద్ర మోదీ ప్రభుత్వం
- ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు,
- ఆర్టికల్ 370 రద్దు వంటి అంశాలు బీజేపీ విజయాలు
- రక్షణ వ్యవస్థ కట్టుదిట్టం చేయడంలో మోదీ ప్రభుత్వం
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాని పదవి చేపట్టి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కార్యాలయంలో గత 11 సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలపై పోటో ప్రదర్శన(ఎగ్జిభిషణ్) ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ ప్రదర్శనని శనివారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు సాధించిన విజయాలపై ముద్రించిన కరపత్రాన్ని విడుదల చేయటం జరిగింది.అనంతరం వికసిత భారత్ - 2047లక్ష్యంపై బిజెపి కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకొని నాయకుడు మోదీ అని (మిగతా 2లో)



# భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి
- ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల తనిఖీ
- మోపాల్, నడిపల్లి రైతు వేదికలు పరిశీలన



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి చట్టం జిల్లాలో సమర్ధవంతంగా అమలయ్యేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. శనివారం ఆయన నిజామాబాద్ ఆర్డీఓ కార్యాలయాన్ని, సౌత్, నార్త్ తహసీల్దార్ ఆఫీసులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ, నిర్ణీత గడువు లోపు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. భూభారతి చట్టంపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుంటే దరఖాస్తులను సకాలంలో, సులభంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని హితవు పలికారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా, భూభారతి చట్టంలోని నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డుల వివరాలతో సరిపోల్చుకుని, క్షేత్రస్థాయి విచారణను పకడ్బందీగా జరపాలని అన్నారు. నూతన ఆర్ఓఆర్ చట్టంలో అప్పీల్, (మిగతా 2లో)

## రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన

# బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

హైదరాబాదులోని రాజ్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్, ప్రెసిడెంట్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ చేతుల మీదుగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎంతో ప్రతిష్టాత్మకమైన బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు అందుకున్నారుతెలంగాణ రాష్ట్రంలో ఒక కామారెడ్డి జిల్లా కలెక్టర్‌కు మాత్రమే ఈ అవార్డు రావడం గమనార్హం. గత సంవత్సరంనుండి ఇండియన్ రెడ్ క్రాస్ సొసెటీ జిల్లా అధ్యక్షులుగా చేసిన సేవలకు గాను ముఖ్యంగా జిల్లాలో ఎక్కువ సంఖ్యలో రక్తదాన శిబిరాలు ప్రభుత్వపరంగా నిర్వహించడం వలన ఈ ప్రత్యేక అవార్డు పొందడం జరిగింది. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ ఎం రాజన్నతో కలిసి జిల్లా అధికారులు అందరితో రక్తదాన విషయంలో సమీక్ష జరిపేవారు. ప్రతి జిల్లా అధికారులు వారి సిబ్బంది తప్పక రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని మోటివేట్ చేయడం మూలంగా ప్రతి నెల రెండు ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది విరివిగా రక్తదానం చేసేవారు. ఇలా సేకరించిన రక్త (మిగతా 2లో)


**సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు**

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ.. తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు

19వ వార్షికోత్సవ

శుభాకాంక్షలు

సూర్య

www.suryaa.com

**బుర్ర మోహన్ గౌడ్** (సీఈఓ)

పాలకవర్గ సభ్యులు

సింగిల్ విండో సొసైటీ కార్యాలయం


పెద్దమల్లారెడ్డి.. బిక్కనూర్ మండలం

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం

### - ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 12 వ వార్షికోత్సవం సందర్భంగా జూన్ 14 నుండి జూలై 6 వరకు జాతీయ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్, ఐవిఎఫ్ సెంట్రల్ కమిటీ సభ్యులు గంజి రాజమౌళి గుప్తా,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా సూచనల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలలో భాగంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ 29 రాష్ట్రాలలో రక్తదాన శిబిరాలు




నిర్వహించి లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించాలని దానిలో భాగంగానే తెలంగాణలో 3 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం కోసం ఈ శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని రక్తదాతలు ప్రాణదాతలు అని, 29 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అందించడం జరిగింది. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను కీ చైన్లను అందజేయడం జరిగింది. 34 మంది ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఫరీదా, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమిల్ హైమద్, వెంకట రమణ,సాయి కృష్ణ,మోతే రాజిరెడ్డి, ప్రమోద్, అరుణ్,పోశెట్టి లు పాల్గొనడం జరిగింది.

# బాల్కొండ మండలంలో విస్తృతస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు

**సూర్య బాల్కొండ**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో టీజీఎండిసి చైర్మన్ అనిల్ ఈరవత్రి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి,సూచనలతో బాల్కొండ మండలంలో గల అన్ని గ్రామాలలో గ్రామ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాలలో భాగంగా ఈరోజు బాల్కొండ మండల కేంద్రంలోగ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు బలంగా ప్రజల్లకు తీసుకువెళ్లాలి అన్నారు.అదేవిధంగా సంక్షేమ పథకాలలో అరువులు ఉండి లబ్ధిపొంద ని వారి గుర్తించి వారి వివరాలు సేకరిం చాలని సూచించారు,గృహ జ్యోతి ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, 500 కె సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులో పేరుపొందుపర్చనావారికి రైతు రుణమాఫీ రైతు భరోసా, 50 వేలకు పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగులు కల్పించడం, బీసీ కులగనన, ఎస్సీ వర్గీకరణ మరెన్నో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించలని సూచించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏకగ్రీవ అభినందనలు తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశాల్లో జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యవర్గ సభ్యులు గ్రామ కార్యవర్గ సభ్యులు అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్వర్టు పనులను పర్యవేక్షించిన కాసుల

**సూర్య- బాన్సువాడ రూరల్**

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి స్టేట్ బ్యాంకు వద్ద వర్షాకాలంలో ఇబ్బందికరంగా మారిన డ్రైనేజీ మరమ్మత్తు పనులను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ తో కలిసి శనివారం పర్యవేక్షించారు.



స్టేట్ బ్యాంక్ వద్ద ఉన్న పెద్ద డ్రైనేజీ కల్వర్టు లోపలపూడిక పేరుక పోవడంతో చిన్న వర్షానికి మోకాళ్ల లోతు నీరు నిలిచి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది.స్థానిక శాసన సభ్యుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు స్టేట్ బ్యాంక్ వద్ద కల్వర్టు పూడిక తీసే పనులను ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ దగ్గర ఉండి పనులు చేపట్టారు.సుమారు 6 గంటల పాటు ట్రాక్టర్ తో డ్రైనేజ్ పై స్లాబ్ తొలగించారు. కల్వర్ట్ లోపల 5అడుగుల మేర పూడిక ఉండటం తో కల్వర్టు కు మధ్యలో, రెండు చివరల , డ్రిల్ చేసి పూడిక తీయించారు. బాన్సువాడ పట్టణంలోని ఎస్బిఐ బ్యాంకు వద్ద వర్షాకాలంలో చెరువును తలపించేలా నీరు నిలుస్తుంది. దీనికి శాశ్వత పరిష్కారం చేయటానికి ప్రయత్నం చేస్తున్నామని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు తెలిపారు .ఆయనతో పాటు స్థానిక నాయకులు మహమ్మద్ ఎజాజ్,బాబా, రఫీక్ తదితరులున్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చలో సంక్షేమ భవన్ ముట్టడి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ముట్టడికి కామారెడ్డి జిల్లా ఏఎస్ఎఫ్ నాయకులు శనివారం రోజున బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసిన సమస్యలు ఏమనగా గురుకుల విద్యాసంస్థల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి.




గురుకులాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి.12 ఎస్సీ గురుకులాలను మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి.గురుకుల విద్యార్థుల పట్ల వివక్ష చూపిస్తున్న గురుకుల సెక్రటరీని విధుల నుండి తొలగించాలి. ఏఐఎస్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన “సంక్షేమ భవన్ ముట్టడి ఉద్రిక్తత విద్యార్థి నాయకుల అరెస్ట్. చేసినట్లు సిపిఐ నాయకులు తెలిపారు.

## యోగ- ఆహారం పై ఆరోగ్య అవగాహన

**సూర్య- బాన్సువాడ**

అంతర్జాతీయ యోగాదినోత్సవం, దశాబ్ది ఉత్సవ వేడుకలను మాసోత్సవాల రూపంలో కేంద్ర ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వ శాఖ రాష్ట్ర ఆయూష్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, కామారెడ్డి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ ఆకుల పర్యవేక్షణలో బాన్స్ వాడ ఆయుష్ విభాగం



ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం అధ్వర్యంలో యోగాచార్య వొల్లం శ్రీనివాస్ గౌడ్ వరుసగా యోగా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో పంచాయితి కార్యాలయంలో శనివారం “యోగ- ఆహారం పై ఆరోగ్య అవగాహన కార్యక్రమం” నిర్వహించారు.వయస్సుల వారీగా అందరికీ శరీరంలోని వ్యవస్థల పనితీరు వాటిలో కలిగే లోపాల సవరణకు అవసరమయ్యే యోగ ఆసనాలు, తేలికపాటి సూక్ష్మ వ్యాయామాలు, అధిక ఆహార సేవనం వల్ల కలిగే ఇబ్బందులు, సహజ ప్రాకృతిక సాత్విక ఆహార నియమాల వల్ల కలిగే లాభాలను వివరించారు. శరీరం- మనస్సుల కలయిక పై యోగ శాస్త్రపరమైన అవగాహన కలిగించారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, సుచిత్ర, అంగన్ వాడి కార్యకర్త పద్మ, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు అంబవ్వ, డ్వాక్రా మహిళలు గంగా మణి, సావిత్రి, ఐకెపి-మల్లీశ్వరి, సాయిలు, మన్నె విఠల్, గాండ్ల పెద్ద సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీకి సన్మానం

**సూర్య- బిక్కనూర్**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండలంలోని రామేశ్వర్ పల్లికి చెందిన బద్దం ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు పొట్టిగిని



శంకర్ శనివారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఒకే పార్టీలో 40 సంవత్సరాలుగా పనిచేస్తూ అంచలంచలుగా ఎదుగుతున్న బద్దం ఇంద్రకరణ్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సాజిద్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుడుం జీవన్ నాయకులు ఉన్నారు

# దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య - మోపాల్**

ఉమ్మడి జిల్లాల బీసీ అభ్యర్థుల నుండి సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ ఉచిత శిక్షణ కొరకు ధరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కల అభ్యర్థి ఈ నెల 16 నుంచి జులై 8వ తేది వరకు ఆన్ లైన్లో దరఖాస్తులు సమర్పించాలన్నా రు మొత్తం 150 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇందులో 100 సీట్లను దరఖాస్తు చేసిన వారికి జులై 12న ఆన్ లైన్ పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తారని మరో 50 మందికి గతంలో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తిర్న్ లైన వారికి అవకాశం కల్పిస్తారన్నారు. ఎంపికైన వారికి హైదరాబాద్ లో టీజీ బీసీ స్టడీ సర్కిల్లో జులై 27వ తేది నుంచి 2026 ఏప్రిల్ 30 వరకు శిక్షణ విస్తారన్నారు. ఉచిత భోజనం, వసతి, రవాణా తో పాటు నెలకు రూ 5 వేల చొప్పున స్టైఫెండ్, పుస్తకాలకు రూ. 5వేలు అందాజేస్తారన్నారు. ఇతర వివరాలకు 08462-241055లో సంప్రదిం చాలని సూశించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### -మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**సూర్య- బిక్కనూర్**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మండల బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. శనివారం మండల పార్టీ ఇంచార్జ్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల స్వల్ప అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందినట్లు, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్లు త్వరలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పర్యటనలు ఉంటాయని గంప గోవర్ధన్ చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, మండలంలోని పెద్ద మల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ కోడూరి సాయ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు కందడి రమేష్ రెడ్డి, ఇతర మండలాల నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతోటే బైపిసి కోర్స్

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ 30 సంవత్సరాల క్రితమే మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్థలాన్ని కేటాయించి, జూనియర్ కళాశాల నిర్మాణానికి కృషి చేశాడని, ఇప్పుడు కళాశాలలో విద్యార్థి సంఘాల నాయకుల కోరిక మేరకు కళాశాలలో బైపీసీ కోర్సు మంజూరు చేయించాడని, దీనిని కొందరు స్వార్ధ రాజకీయం కోసం బైబీసీ కోర్సును తామే మంజూరు చేయించామని చెప్పుకోవడం సిగ్గుచేటని సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితువు పలికాడు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, మాజీ ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నీలా ఆంజనేయులు, నర్మాల రామచంద్రం, యూత్ నాయకుడు కర్నాల శ్రీనివాస్ ఉన్నారు

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై శివకుమార్

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని నర్సింగ్ రావు పల్లి చౌరస్తా వద్ద హైదరాబాద్ నాందేడ్ 161 ప్రధాన రహదారిపై వాహనాలను నిజాంసాగర్ ఎస్సై శివ కుమార్ శనివారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ




వాహనాలను నడిపే వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సును తప్పకుండా కలిగి ఉండాలన్నారు. వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువీకరణ పత్రాలు వాహనంతో పాటు ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనం నడపవద్దని, వాహనాలను అతివేగంగా నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహన దారులు వాహనాలను నెమ్మదిగా నడిపి గమ్యం చేరుకోవాలన్నారు.ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కామారెడ్డి జిల్లాలో నేడు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అధాలాత్

## - పలు కీలక సమస్యలకు పరిష్కారం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నేడు కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యం లో జిల్లా లో నేడు లోక్ అదా లత్ నిర్వహించినట్లు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి తెలిపారు. అనంతరం నేడు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు చైర్మన్ Dr. Ch VRRవరప్రసాద్ మాట్లాడుతూ లోక్ అదాల త్ కేసు పరిష్కారం అయి అవార్డు పాస్ చేస్తే అది అంతిమ తీర్పు అవుతుంది. చీటింగ్ కేసులు, సైబర్ కేసులు, బ్యాంకు ప్రీ లిటిగేషన్ కేసులు , చెక్ బౌన్స్ కేసులు ఈ లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చు అన్నారు. ముఖ్యంగా భార్య భర్తల కేసులు కూడా పరిష్కారం చేయబ డుతుంది. వారితో మాట్లాడి కలపడానికి ప్రయత్నించడం రాజి చేయడం వాళ్ళ వాటికి సంబంధించిన మిగతా కేసులు కూడా పరిష్కారం అయినట్టే





అన్నారు. 498 ఐపీసీ కేసులలో కూడా మొదట పోలీస్ వాళ్ళు కేసు ఫైల్ చేయకుండా జాతీయ కోర్టు చెప్పిన విధంగా మొదట వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారని భావిస్తున్నాను అన్నారు. DLSA సెక్రటరీ ట్.నాగరాణి కూడా కేసుల పరిష్కారానికి ఇరు పార్టీలకి కౌన్సిలింగ్ చేసి పరిష్కరిస్తున్నారని అన్నారు. DLSA సెక్రటరీ ట్.నాగరాణి మాట్లాడుతూ వీలైనంత ఎక్కువ కేసులు పరిష్కారం చేసి జిల్లా కి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జిల్లా అడిషనల్ సూపెరింటెండ్ అఫ్ పోలీస్ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ మా సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని జిల్లా పోలీస్ లకి సూచనలు కూడా ఇచ్చామన్నారు. బార్ ప్రెసిడెంట్ నంద రమేష్ మాట్లాడుతూ మా న్యాయవాదులంద రు పూర్తి సహకారం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి, సీనియర్ సివిల్ జడ్జి Dr సుమలత , జూనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి సుధాకర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి దీక్ష జిల్లా అడిషనల్ సూపెరింటెండ్ అఫ్ పోలీస్ నర్సింహా రెడ్డి, బార్ ప్రెసిడెంట్ నంద రమేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజా గోపాల్ గౌడ్ , APP దామోదర్ రెడ్డి , సూర్య ప్రకాష్, CI's చంద్ర శేఖర్ రెడ్డి, సంపత్, న్యాయవాదులు శంకర్ రెడ్డి, దేవరాజ్ గౌడ్, శ్రీధర్, శ్యామ్ గోపాల్ రావు , న్యాయ శాఖా సిబ్బంది భుజంగ్ రావు , శ్రీధర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కామారెడ్డి సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జాతీయ లోక్ అదాలత్‌లో కీలక పరిష్కారం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (%DLSA%) ఒక ముఖ్యమైన విజయాన్ని నమోదు చేసింది. దాదాపు 1.40 కోట్ల విలువైన ఒక మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసు సామ రస్య పూరితంగా పరిష్కరించబడింది. ఈ విజయవంతమైన పరిష్కారం కామారెడ్డి జిల్లాలో లోక్ అదాలత్ వ్యవస్థను న్యాయ ప్రాప్తిలో ప్రభావవంతమైన మాధ్యమంగా నిలబెట్టింది. కేసు నేపథ్యం ఈ కేసులో మరణించిన ప్రభుత్వ ఉద్యోగి తల్ల పల్లి శ్రీనివాస్ గౌడ్ తాడ్వాయి గ్రామం సమీపంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణి స్తున్నప్పుడు జరిగిన ప్రమాదంలో మరణించిన ఘటనకు సంబంధించింది. మృతుని కుటుంబం శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ సహా పలువురు ప్రతివాదులపై కోర్టులో క్లెయిమ్ దాఖలు చేసింది. వారు మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (MACT) మరియు జిల్లా కోర్టును న్యాయవాదు




లు టి. దేవరాజ్ గౌడ్, నంద రమేశ్, మరియు జె.పి. శ్రవణ్ గౌడ్ ద్వారా ఆశ్రయించి, 2 కోట్ల పరిహారం కోరారు. మధ్యవర్తిత్వం మరియు పరిష్కారం కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సౌజన్యంతో చేపట్టిన చర్చలు, సమన్వయ కృషి ఫలితంగా, రెండు పక్షాలు ఒక సామర స్యపూరిత ఒప్పందానికి వచ్చాయి. ఇందులో ప్రతివాదులు 1.40 కోట్లను పరిహారంగా చెల్లించేందుకు అంగీకరించడంతో, ఈ కేసు జాతీయ లోక్ అదాలత్ ద్వారా విజయవంతంగా పరిష్కరించబడింది.మాన్యతలు మరియు అభినందనలు ఈ విజయవంతమైన పరిష్కారంలో భాగంగా, గౌరవనీయ ప్రధాన జిల్లా న్యాయమూర్తి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, ఈ కేసులో పాత్ర వహించిన న్యాయవాదులను మరియు సహకరించిన ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులను హృదయపూర్వకంగా అభినందించారు.ఫలితం మరియు ప్రభావం ఈ పరిష్కారం ద్వారా బాధిత కుటుంబానికి సకాలంలో న్యాయం లభించడమే కాక, ప్రజలకు సత్వర, సరళమైన న్యాయనివారణ అందించడంలో లోక్ అదాలత్ వ్యవస్థ ఎంత ప్రభావవంతంగా ఉందో స్పష్టమైంది. కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రజలందరినీ తమ వివాదాలను జాతీయ లోక్ అదాలత్ వేదికగా త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకునేలా ప్రోత్సహిస్తుంది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు బిజెపి దే

## -ఎంపీ అరవింద్

**సూర్య- నవీపేట్**

పట్టణాలలో అయినా, గ్రామా లలో అయినా భవిష్యత్తు భారతీయ జనతా పార్టీదేనని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. మండలంలో గల నవీపేట్, కోస్లి గ్రామాలకు చెందిన పలువురు యువకులు ఎంపీ ధర్మపురి అరవింద్




సమక్షంలో శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. జిల్లా కేంద్రంలో గల ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, తెరాస పార్టీల నుండి బిజెపిలో చేరిన వారికి కండువాలను కప్పి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. పట్టణాలలో అయినా, గ్రామాల్లో అయినా భవిష్యత్తు భారతీయ జనతా పార్టీదేనని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కార్పొరేషన్ చైర్మన్ లు, జెడ్పి చైర్మన్ లు, ఎంపీపీలు జడ్పిటిసి స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందని జోష్యం చెప్పారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని, కష్టపడిన వారికి ఎన్నికలలో పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, మండల అధ్యక్షుడు ద్యాగ సరిన్, ప్రధాన కార్యదర్శిలు రాజేందర్ కుమార్ గౌడ్, నీరడి భూషణ్, బందారి రాజశేఖర్, పిల్లి శ్రీకాంత్, పంద్ల శ్రీనివాస్, గంగాధర్, అజయ్, నాగభూషణం, ఆనంద్, బాలగంగాధర్, భాను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం రోడ్డు పై బైఠాయించిన మహిళలు

## - ఖాళీ బిందెలతో రోడ్డుపై రాస్తారోకో నిరసన

**సూర్య నిజాంసాగర్**

మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో శనివారం బాన్సువాడ హైదరాబాద్ ప్రధాన రహదారిపై బస్టాండ్ సమీపంలో బుడగ జంగం కాలనీకి చెందిన మహి



ళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. గత వారం రోజుల నుండి కాలనీలో త్రాగునీరు రావడంలేదని ఎన్నిసార్లు విన్నవించుకున్న ఎవరూ పట్టించుకో వడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు కాలనీ వాసులు బాన్సువాడ హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తా రోకో చేయడంతో బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి.విషయం తెలు సుకున్న నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ కానిస్టేబుల్ లను పంపించి రోడ్డు పై బైఠాయించిన వారిని సముదాయించి సంబంధిత అధికారులతో మాట్లా డి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో కాలనీ వాసులు ఆందోళన విరమించారు.

# విఠలేశ్వరాలయానికి బంగారు గొలుసు వితరణ

**సూర్య,బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలోని బైరాపూర్ గ్రామంలో వెలసినటువంటి విఠలేశ్వర ఆలయానికి హైదరాబాద్ కి చెందిన దంపతులు పూజిత, లోకేశ్వరరావు విఠలేశ్వరు



నికి 80,000 రూపాయల విలువైన 8 గ్రాముల బంగారు గొలుసును కానుకగా అందజేశారు. దంపతులకు దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ఉన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలం లోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు శనివారం లింగంపేట్ కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షుడు



బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపి ణీ చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం శనివారం మండలంలోని కొండాపూర్,భవానిపేట్, బాయన్పల్లి, బాణాపూర్, బోనాల్, గ్రామాలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు 23 లక్షల 2 వేల 668 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్,కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు ఎల్లయ్య, లింగంపేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, మైనార్టీ నాయకుడు రఫీయొద్దిన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిరాం,శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక బదిలీలు - బాధ్యతాయుత విధులకు పునాది

**-79 మంది హోంగార్డులు, 63 మంది సివిల్ మరియు 07 మంది ఎంప్టీ సెక్షన్ ఏఆర్ కానిస్టేబుల్స్, 20 మంది సివిల్ హెడ్ కానిస్టేబుల్స్.23 మంది అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ల (ఏఎస్సైలు) లకు కౌన్సిలింగ్ ద్వారా బదిలి ప్రక్రియ నిర్వహించిన జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గత 4,5 రోజులుగా కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్స్ వాడ సబ్ డివిజినల్ పరిధిలోని హెూం గార్డు నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు బదిలీల ప్రక్రియను వ్యక్తిగతంగా అధికారులతో కౌన్సి లింగ్ ద్వారా, విల్లింగ్ స్టేషన్లు, స్పౌస్ ప్రిఫ రెన్స్, సీనియారిటీ, ఆరోగ్య పరిస్థితులు, సేవా రికార్డుల ఆధారంగా పూర్తి పారదర్శకతతో ముగించినట్టు తెలిపారు.పారదర్శక బదిలీలతో



పాటు ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి. ప్రజల మధ్య ఎల్లప్పుడూ విజిబుల్ పోలీస్ గా ఉండేలా శ్రమించాలి. నిబంధనలు పాటించకపోతే శాఖపరమైన చర్యలు తప్పవు. కొత్త స్థానాల్లో ప్రతి ఒక్కరు నూతన ఉత్సాహంతో న్యాయసమ్మతంగా ప్రజల పట్ల బాధ్యతతో విధుల్లో నిమగ్నం కావాలి అని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు.

# 45లక్షల ఏటీఎం సొమ్ముతో ఉద్యోగి పరార్

**సూర్య - మోపాల్,**

ఏటీఎం మిషన్లలో డిపాజిట్ చేయాల్సిన రూ. 45లక్షలతో సెక్యూరిటీ ఏజెన్సీ ఉద్యోగి పరరై నట్లు తెలుస్తుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ నగరం లోని ఎల్లమ్మగుట్ట లో ఉన్న ఓ ఏజెన్సీలో ఈ ఘటన చోటు చేసు



కున్నట్లు తెలిసింది. విశ్వాసనీయ సమాచారం మేరకు, జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ బ్యాంకులు, ఏ టీ ఎం,లలో డబ్బులు డిపాజిట్ చేసేందుకు సదరు ఏజెన్సీ కి అప్పగిస్తారు.అయితే ఓ ప్రయివేట్ బ్యాంకుకుచెందిన సుమారు రూ45 లక్షలను బోధన్ లోని ఏటీఎం లలో డిపాజిట్ చేయాలసి ఉంది. కాగా ఆ డబ్బును సెక్యూరిటీ ఏజెన్సీ ఉద్యోగి ఎత్తుకెళ్లినట్లు తెలిసింది.ఈ ఘటనపై నాలుగో టౌన్ పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.

# రహదారి పై పడిన మర్రి చెట్టును జెసిబి తో తొలగించిన పోలీసులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి కామారెడ్డి ప్రధాన రహదారి పై కూలిన మర్రి చెట్టు న్ని ఎల్లారెడ్డి పోలీసులు తొలగించి, ట్రాఫిక్ కి అంత రాయం లేకుండా చూసారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా శుక్రవారం రాత్రి



ఎల్లారెడ్డి నుండి కామారెడ్డి ప్రధాన రహదారి పై ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఒక పెద్ద మర్రి చెట్టు రోడ్డుపై పడిపోవడం వల్ల రహదారి పూర్తిగా మూసివేయబడింది. సమాచారం అందిన వెంటనే ఏ ఎస్సై నరేందర్, పెట్రోల్ కార్ సిబ్బంది అనీల్, స్వామి ఘటన స్థలానికి చేరుకొని, జెసిబి తో స్థానికుల సహాయంతో రహదారి పై పడిన చెట్టును తొలగించి వాహనాల రాకపోకలు పునరుద్ధరించారు. వీరిని పోలీస్ ఉన్నతధికారులు అభినందించారు.